క్లుప్తంగా

సర్వాయి పాపన్న విగ్రహాలు నెలకొల్పాలి

గన్నేరువరం: ప్రతీ ఊరిలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలను నెలకొల్పాలని సర్వాయి పాపన్న రాష్ట్ర అధికార ప్రతినిధి జాగిరి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడారు. గౌడ కులస్తులందరూ కలిసి పాపన్న విగ్రహాలను ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం సేఫ్టీ మోకులు అందజేయాలని, ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుండి పడి మృతిచెందినవారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో బీసీలు సత్తా చాటాలన్నారు. బహుజన రాజ్యం రావాలంటే ఒక తాటిపై నిలవాలన్నారు. సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

25, 26 తేదీల్లో ఎస్‌జీఎఫ్ క్రీడాపోటీలు

గన్నేరువరం: గన్నేరువరం మండల స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలు జెడ్పీహెచ్‌ఎస్ జంగపల్లి క్రీడా మైదానంలో జరుగుతాయని ఎంఈవో కె.శ్రీనివాస్‌రెడ్డి ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు అండర్ -14, 17 విభాగాలల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడల్లో ఎంపికలుంటాయని, 25న బాలురు, 26న బాలికలకు పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. వివరాలకు 9441700892 నంబర్ సంప్రదించాలన్నారు.

శ్రీవారి సేవలో బొంతుపల్లి వాసులు

వీణవంక: మండలంలోని బొంతుపల్లి గ్రామానికి చెందిన 37మంది భక్తులతో పాటు ఇతర గ్రామాలకు చెందిన మరో ఆరుగురు తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారి సేవకు తరలివెళ్లారు. 17 నుంచి సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. శ్రీవారి సేవకు ఒకే గ్రామం నుంచి భారీగా భక్తులు తరలివెళ్లడంతో అక్కడి సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఇప్పటికే నాలుగుసార్లు శ్రీవారి సేవకు వెళ్లినట్లు భక్తులు తెలిపారు. కార్యక్రమంలో జంగ కౌసల్య, సింగారపు సరిత, రత్నాకర్‌రెడ్డి, వీరగోని శ్రీనివాస్, కోమాల్‌రెడ్డి, చదువు జితేందర్‌రెడ్డి, నల్లగోని తిరుపతి, సదయ్యలున్నారు.

క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

రామడుగు: రామడుగు మండల విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పీఎం విశ్వకర్మయోజన పథకం అమలు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు జిట్టవేని అంజిబాబు, కట్ట రవీందర్, విశ్వకర్మ సంఘం నాయకులు కనపర్తి కుమారస్వామి, భాస్కరాచారి, శ్రీనివాసాచారి, రాజు, భరత్‌చారి, శేఖర్, తిరుపతిచారి, కిషన్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



గన్నేరువరం: మండలంలోని సాంబయ్యపల్లి గ్రామానికి చెందిన జీల సతీశ్ ఇటీవల మృతి చెందాడు. ఆయన కుటుంబానికి తనతో చదువుకున్న గన్నేరువరం ప్రభుత్వ పాఠశాల 2006 పదోతరగతి విద్యార్థులు అండగా నిలిచారు. రూ.1,10,000 సేకరించి ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి సంబంధిత పత్రాలను పత్రాలను సతీశ్ భార్య కవితకు శుక్రవారం అందజేశారు.

కాచిరెడ్డిపల్లిలో వైద్యశిబిరం



గంగాధర: మండలంలోని కాచిరెడ్డిపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సర్పంచు జోగు లక్ష్మిరాజం ప్రారంభించారు. పలువురికి బీపీ, షుగర్ తదితర పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. గ్రామస్తులు వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి వివరించారు. శిబిరంలో డాక్టర్ ప్రియాంక, సూపర్‌వైజర్ జాకీర్, హెల్త్ ఏఎన్ఎం కరుణ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నియామకం

గంగాధర: గంగాధర మండలానికి చెందిన ఆకుల మనోహర్‌ను జీజేపీ సోషల్ మీడియా జిల్లా కోకన్వీనర్‌గా పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి నియమించారు. నియామకానికి సహకరించిన నాయకులకు మనోహర్ కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు, తెలంగాణ ప్రభుత్వ వైఫల్యాలను ప్రచారం చేస్తానని పేర్కొన్నారు.

అమలుకు నోచుకోని హామీ

- గర్శకుర్తి మండల కేంద్రంగా ఏర్పాటుకు మోక్షం ఎప్పుడో...?
- రాష్ట్రం ఏర్పడక ముందు నుంచే డిమాండ్
- అమలుకు నోచుకోని ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేల హామీలు
- రోజులుగా కొనసాగిన నిరాహార దీక్ష



దీక్ష విరమింపజేస్తున్న ఎమ్మెల్యే (ఫైల్)



గర్శకుర్తి గ్రామం

గంగాధర: మండలంలోని గర్శకుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని తెలంగాణ ఏర్పడక ముందు నుంచి చేస్తున్న డిమాండ్ రాష్ట్రం ఏర్పాటైనా నెరవేరడం లేదు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు కరీంనగర్ ఎంపీగా పోటీ చేసే సమయంలో గర్శకుర్తి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేస్తామని ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ, ప్రతి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో గెలిచిన తరువాత మండలం చేస్తామని ఎమ్మెల్యే అభ్యర్థుల హామీలు అమలుకు నోచుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో కొత్తగా మండలాలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేస్తున్న ప్రతిసారి మండల కేంద్రంగా ఏర్పాటుకు మోక్షం లభిస్తుందని గ్రామస్తులు ఆశపడుతున్నారు. త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానున్న తరుణంలో ఆలోపు మండలంగా మోక్షం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఏళ్లుగా ఎదురుచూపు...

తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ఎదురుచూపు తప్పడం లేదు. 2016లో ప్రభుత్వం కొత్త జిల్లాలు, మండలాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. అదే సమయంలో గర్శకుర్తి మండలంగా చేయాలని గ్రామస్తులు నిరాహార దీక్ష, ఆందోళనలు చేపట్టారు. మంత్రి కేటీఆర్, అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించినా ఫలితం లేదు. అయినా గ్రామస్తులు తమ ప్రయత్నాలు విరమించలేదు. మండల ఏర్పాటుపై ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ దృష్టికి తీసుకెళ్లడంతో గర్శకుర్తితో పాటు బూర్గుపల్లి, రామడుగు మండలం గోపాల్‌రావుపేటను మండలంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ప్రభుత్వం తరుచూ కొత్త మండలాలను ఏర్పాటు చేస్తు గెజిట్ విడుదల చేస్తున్నా చొప్పదండి నియోజకవర్గంలో కొత్త మండాలాల ఏర్పాటుకు మోక్షం లభించడం లేదు. కరీంనగర్ ఎంపీగా పోటీ చేసే సమయంలో ఇచ్చిన హామీ విషయాన్ని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం.

నిరాహార దీక్షలు...

గర్శకుర్తి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. ఏప్రిల్ 30న దీక్ష ప్రారంభించి రోజురోజుకు తీవ్రం చేశారు. దీక్ష 68వ రోజుకు చేరుకున్న తరువాత ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లి ప్రకటన చేయిస్తానని హామీ ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఆతరువాత జరిగిన శాసనసభ సమావేశాల్లో గర్శకుర్తి, రామడుగు మండలం గోపాల్‌రావుపేట మండల కేంద్రాలుగా ఏర్పాటు విషయాన్ని మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

మండల కేంద్రంగా ప్రకటించాలి



గర్శకుర్తి గ్రామాన్ని వెంటనే మండల కేంద్రంగా ప్రభుత్వం ప్రకటించాలి. కొత్త మండలాలు ప్రకటిస్తున్న ప్రతిసారి మా ఊరు పేరు వస్తుందని ఆశపడ్డాం. మండల ప్రకటన రాకపోవడంతో మండల సాధన కోసం రెండు నెలల నుంచి నిరాహార దీక్షలు చేసినం. ఎమ్మెల్యే హామీ ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

– అలువాల రాజేశం, గర్శకుర్తి

చుట్టుపక్కల గ్రామాలకు అనుకూలం



కార్మిక క్షేత్రం గర్శకుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తే చుట్టు పక్కల పది, పన్నెండు గ్రామాలకు అనుకూలంగా ఉంటుంది. గంగాధర మండల కేంద్రానికి వెళ్లడానికి వ్యయప్రయాసాలు తప్పడం లేదు. గర్శకుర్తి మండల ఏర్పాటుకు అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు సానుకూలంగా ఉన్నారు.

– పోరెడ్డి లక్ష్మారెడ్డి, ఆచంపల్లి

సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి

చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్



శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

రామడుగు: ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతిగా పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మండలంలోని గోపాల్‌రావుపేట మార్కెట్ యార్డులో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కవిత, గోపాల్‌రావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి, కొక్కెరకుంట సింగిల్ విండో చైర్మన్ మురళీకృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు ఎడవెల్లి నరేందర్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బండ అజయ్‌రెడ్డి, కొండగట్టు దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు దాసరి రాజేందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట్ల వెంకట్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక...

మండలంలోని దేశరాజ్‌పల్లి గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఎమ్మెల్యే సమక్షంలో బూరుగుపల్లి క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. చొప్పదండి ఎమ్మెల్యే గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎలకపల్లి లచ్చయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, నాయకులులక్ష్మణ్, వెంకట్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి పలువురు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నిరసన



ర్యాలీ నిర్వహిస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్

జమ్మికుంట: కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్‌లో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ ఉద్యోగులు జిల్లా మున్సిపల్ జేఏసీ పిలుపు మేరకు పట్టణంలో నల్లబ్యాడ్జీలతో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, ఇరవై ఏళ్లుగా పనిచేస్తున్నవారిని పర్మినెంట్ చేయాలన్నారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ భూపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు దొడ్డ రాజేందర్, దూడపాక స్వామి, కామెడి సదాశివరెడ్డి, వడ్లూరి సరోజన, గుల్లి సరోజన, దొడ్డ రత్నాకర్, జక్కె కరుణాకర్, తౌడి ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'వేస్టు టు వండర్ కాంపిటీషన్'



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కమిషనర్ శ్రీనివాస్

జమ్మికుంట: జమ్మికుంట మున్సిపాలిటీ పాత కార్యాలయంలో వేస్ట్ టు వండర్ కాంపిటీషన్(చెత్త నుంచి నూతన వస్తువులు తయారు చేయడం) పోస్టర్‌ను కమిషనర్ బి. శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. ఈ నెల 23 నుంచి 28 వరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ఆసక్తి ఉన్నవారు మున్సిపల్ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. 30న వస్తువుల ప్రదర్శన, అనంతరం విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలు, యువత, విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేనేజర్ భూపాల్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వాణి, ఎన్విరాల్‌మెంట్ ఇంజినీర్ శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్స్, వార్డు ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు 'గృహలక్ష్మి' వర్తింపజేయాలి



ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, మహిళలు

గన్నేరువరం: అర్హులకు గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట పార్టీ మండల అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు ధర్నా చేశారు. అర్హులకు పథకం మంజూరు చేయాలని కోరుతూ ఎంపీడీవో స్వాతికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి సునీల్, జిల్లా అధికార ప్రతినిధి మల్లేశం, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కొమురయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అనిల్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రవి, గన్నేరువరం గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ అభివృద్ధే లక్ష్యం



రాయమల్లును సన్మానిస్తున్న విజయభాస్కర్‌రెడ్డి

వీణవంక: సొసైటీ అభివృద్ధే లక్ష్యంగా పాలకవర్గం కృషి చేస్తుందని, డీ గ్రేడ్‌లో ఉన్న సొసైటీని ఏ గ్రేడ్‌లోకి తీసుకొచ్చామని పీఏసీఎస్ చైర్మన్ మవ్వురపు విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో ప్రకాశ్‌రెడ్డి సొసైటీ లావాదేవీలను చదివి వినిపించారు. గతంలో గన్నీ సంచుల్లో భారీగా అవకతవకలు జరిగాయని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సభ్యులు ఆరోపించారు. యూరియా బస్తాలు అందుబాటులో లేవని, రైతులకు ఎందుకు సహకరించడంలేదని మండిపడ్డారు. చైర్మన్ మాట్లాడుతూ.. గన్నీ సంచులకు విషయంపై పాలకవర్గానికి సంబంధం లేదని, సొసైటీ అభివృద్ధే ఎజెండాగా పని చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం సొసైటీలో పనిచేసిన రాయమల్లు పదవి విరమణ చేయడంతో పాలకవర్గం ఘనంగా సన్మానించింది. ఆయన సేవలు మరువలేమని కొనియాడారు. కార్యక్రమంలో డైరెక్టర్లు కట్కూరి మధుసుదన్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, రాములు, గెల్లు మల్లయ్య, కొలిపాక తిరుమల్, గూటం సమ్మిరెడ్డి, చెక్కబండి శ్రీనివాస్‌రెడ్డి, సభ్యులు రఘునాథ్‌రెడ్డి, చింతల శ్యాంసుందర్‌రెడ్డి, సాహెబ్‌హుస్సేన్, గంగాడి రాజిరెడ్డి, మాజీ చైర్మన్ గంగాడి తిరుపతిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి ఉన్నారు.

గ్రామాల్లో పోషణ మాసం

రామడుగు: మండలంలోని తిర్మలాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. గంగాధర ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి కస్తూరీ మాట్లాడుతూ.. ప్రతి మహిళ మంచి పోషకాహారం తీసుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బక్కశెట్టి నర్సయ్య, సూపర్‌వైజర్ జయప్రద, ఐసీపీఎస్ జిల్లా కోఆర్డినేటర్ కవిత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రక్తహీనతపై అవగాహన పెంచుకోవాలి

ప్రతీ మహిళ రక్తహీనతపై అవగాహన పెంచుకొని మంచి పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని గౌతమి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ గౌతమిరెడ్డి తెలిపారు. మండలంలోని కొక్కెరకుంట డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో శుక్రవారం రైజింగ్‌సన్ యూత్ క్లబ్ సమన్వయంతో ఉచిత ఎనీమియా శిబిరం నిర్వహించారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరంభ్ అనే కార్యక్రమం ద్వారా ఉచితంగా రక్త పరీక్షలను నిర్వహించి మందులు అందించడం జరుగుతోందని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు దాదాపు పదివేల మందికి పరీక్షలు చేశామని చెప్పారు. సర్పంచ్ ఉమ్మెంతల అభిషేక్‌రెడ్డి, జాతీయ యువజన అవార్డు గ్రహీత కిరణ్‌కుమార్, జిల్లా యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్, అంగన్‌వాడీ టీచర్లు కనకలక్ష్మి, అంజలి, క్లబ్ సభ్యులు నవీన్‌కుమార్, వెంకటేష్, అజయ్, సతీష్, ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

చొప్పదండి: ప్రభుత్వం సరఫరా చేస్తున్న పోషకాహారాన్ని బాలింతలు, గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ చిలుక రవీందర్ కోరారు. మండలంలోని పెద్దకూర్మపల్లి గ్రామంలో శుక్రవారం పోషణ మాసం సందర్భంగా సీమంతం నిర్వహించారు. అనంతరం గ్రామంలోని మహిళలతో పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. సర్పంచ్ గంగమల్లయ్య, ఎంపీటీసీ తిరుపతి, ఉపసర్పంచ్ దామోదర్ రెడ్డి, సూపర్‌వైజర్ రమాదేవి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ మావురం మల్లికార్జున్ రెడ్డి, ఏఈవో రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: మండలంలోని మల్యాల పాఠశాల విద్యార్థులకు శుక్రవారం పోషకాహారంపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ-1, 2 కేంద్రాల ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవం ఘనంగా నిర్వహించారు. పోషణ మాసోత్సవంలో భాగంగా కార్యక్రమం నిర్వహించినట్లు రమాదేవి తెలిపారు. పిల్లల పెరుగుదలకు పౌష్టికాహారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం కె. రాములు, పీఎస్‌హెచ్ఎం దబ్బెట రవీందర్, అంగన్‌వాడీ టీచర్లు లీల, సుజాత, పాల్గొన్నారు.

నేడు పవర్‌కట్ ప్రాంతాలు

మానకొండూర్: మండలంలోని చెంజర్ల సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నామని ఏఈ రమేశ్ తెలిపారు. నేషనల్ హైవే విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనుల కారణంగా ఈదులగట్టేపల్లి, ఖాదర్‌గూడెం, చెంజర్ల, పెద్దూరుపల్లి గ్రామాలకు ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

సభ్యత్వ నమోదు



పోస్టర్ ఆవిష్క రిస్తున్న నాయకులు

గంగాధర: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం డీటీఎఫ్ నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రజతోత్సవ మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కిషన్ రెడ్డి, సముద్రాల అంజయ్య, గదీశ్వర్‌రెడ్డి,రాజేందర్,ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి



అన్నారంలో కుంకుమ పూజలు మహిళలు



అన్నదానంలో సీఐ ఇంద్రసేనారెడ్డి

జమ్మికుంట: గణేశ్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లోని వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు. మండలంలోని పాపక్కపల్లి గ్రామానికి చెందిన బీజేపీ యువ నాయకులను కౌశిక్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరాం శ్యామ్, సర్పంచ్ ఖాట్మండు మహేందర్, నాయకులు అద్దూరి భుజంగారావ్, బండారి కొమురయ్య, లవన్‌కుమార్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్: మండలంలోని అన్నారం రేణుకా ఎల్లమ్మ ఆలయంలో, యాదవ సంఘం ఆధ్వర్యంలో వినాయక మండప ఏర్పాటు చేశారు. శుక్రవారం విగ్రహం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమపూజలు నిర్వహించారు. అన్నదానం చేశారు.

రామడుగు: గణేశ్ మండపాల నిర్వాహకులు గణేశ్ ఉత్సవాలను జాగ్రత్తలు పాటిస్తూ శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్సై తోట తిరుపతి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని గణేశ్ మండపాల నిర్వాహకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూచుకోవాలన్నారు.

తిమ్మాపూర్: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వినాయక మండపాల్లో కుంకుమ పూజలు, గణపతి హోమాలు చేశారు. అల్గునూర్ అంబేద్కర్‌నగర్, తిమ్మాపూర్ శ్రీహోమ్స్ కాలనీలో దాతలు బత్తుల అపర్ణ, మియాపురం శరణ్య ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. తిమ్మాపూర్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై ప్రమోద్‌రెడ్డి హాజరయ్యారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల అరెస్టు

రామడుగు: జాతీయ రహదారుల నిర్బంధం కార్యక్రమానికి మంద కృష్ణ మాదిగ పిలుపునివ్వడంతో మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులను శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులతో ఎమ్మార్పీఎస్ ఉద్యమాలను ఆపలేరని హెచ్చరించారు.

24న సాంస్కృతిక సంస్థల సమాఖ్య మండల కమిటీ ఎన్నిక

వీణవంక: సాంస్కృతిక సంస్థల సమాఖ్య మండల కమిటీని 24న వీణవంకలో ఎన్నుకోనున్నామని హుజూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు తాండ్ర శంకర్ తెలిపారు. మండలంలోని కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బొంగోని రాజయ్య, గడ్డం నారాయణగౌడ్, రామస్వామి, దూలం కనకయ్య, కాంపెల్లి సంపత్, పెద్ది నారాయణరెడ్డి తదిరతులు ఉన్నారు.

ప్రమాదానికి కారణమైన వాహనం పట్టివేత

శంకరపట్నం: ఇటీవల జరిగిన హిట్ అండ్ రన్ కేసును ఛేదించినట్లు ఏసీపీ జీవన్ రెడ్డి వెల్లడించారు. వారం రోజుల క్రితం కొత్తగట్టు శివారులోని బ్రిడ్జి వద్ద సైకిల్‌పై వెళ్తున్న మల్యాల శ్రీనివాస్‌ను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో మృత్యువాత పడ్డాడు. ఎస్సై లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రెండు బృందాలు వాహనాన్ని కనిపెట్టాయని, మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన వాహనంగా గుర్తించామన్నారు. సీఐ సంతోష్ కుమార్, ఎస్సై లక్ష్మారెడ్డి, సిబ్బందిని ఏసీపీ అభినందించారు

పరామర్శ

గన్నేరువరం: మండలంలోని యాస్వాడ గ్రామానికి చెందిన గువ్వల తిరుపతి కుమారుడు సాజన్(3) ఇటీవల ఇంకుడుగుంతలో పడి మృతిచెందాడు. బాలుడి కుటుంబ సభ్యులను శుక్రవారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించారు. వెంట జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి, ఎంపీడీవో స్వాతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకన్న, ఆర్ఎస్ఎస్ మండల కోఆర్డినేటర్ తిరుపతిరెడ్డి, సర్పంచ్ మధుకర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆంజనేయులు, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

చేనేత సంఘాల రుణమాఫీకి కృషిచేయాలి

హుజూరాబాద్: రైతు రుణమాఫీ మాదిరిగా చేనేత సంఘాల రుణమాఫీకి ప్రభుత్వం కృషి చేయాలని హుజూరాబాద్ చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి, విక్రయ సంఘం అధ్యక్షుడు ఎలిగేటి ఉపేందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పట్టణంలోని చేనేత సహకార సంఘం వార్షిక మహాసభ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. కార్మికులు, సభ్యులు నూతన డిజైన్లలో ఉత్పత్తి చేయాలని, సొంత విక్రయాలు పెంచే విధంగా అవసరం ఉన్న రకాలను తయారు చేయాలన్నారు. సంఘ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వార్షిక నివేదికను సమర్పించి ఆదాయ, వ్యయాలను తెలిపారు. 22 తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకులు సంపత్ మాట్లాడుతూ... ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని, సంఘాన్ని అభివృద్ధి పథంలో నడపాలన్నారు. కార్యక్రమంలో వై. శ్రీకాంత్‌రెడ్డి, డి. అనిత, యాదగిరి, మహాదేవ్, సత్యనారాయణ, ప్రభాకర్, సుమలత, వాణి సభ్యులు పాల్గొన్నారు.